మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# పశువుల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన నిఘా

**పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**

**మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ జానకి ధరావత్**

**అడ్డాకుల టోల్ గేట్ చెక్ పోస్ట్ సందర్శన**

**అడ్డాకుల, మే 25 ప్రభాతవార్త :** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పశువుల అక్రమ రవాణా జరగకుండా నిరోధించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త, జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం అడ్డాకల్ టోల్‌గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా జిల్లా ఎస్పీ డి.జానకి సంయుక్తంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ అధికారులకు పశువుల రవాణాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.



టోల్‌గేట్ చెక్‌పోస్టు సందర్శిస్తున్న కలెక్టర్, ఎస్పీ



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ జానకీ ధరావత్

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి**

**పారదర్శకంగా విచారణ ఉండాలి**

**సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా ఎస్పీ**

**మహబూబ్‌నగర్ క్రైమ్, మే 25 ప్రభాతవార్త:** వివిధ సమస్యలపై జిల్లా ఎస్పీ కార్యాలయంలో అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు. కుటుంబ వివాదాలు, భూ సమస్యలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు, ఇతర అంశాలకు సంబంధించిన పలువురు బాధితుల వినతులను ఓర్పుతో విని సంబంధిత పోలీస్ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం పోలీసు శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారించి చట్టపరమైన చర్యల ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి అధికారి ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ స్పందనాత్మకంగా పనిచేయాలని సూచించారు. అలాగే మహిళలు, వృద్ధులు, సైబర్ మోసాలకు గురైన బాధితుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ..

**నారాయణపేట, మే 25 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అధికారులకు సూచించారు. సమీకృత ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంకతో పాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనుకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

# బడిబాటతో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచాలి

**నారాయణపేట,మే 25 ప్రభాతవార్త :**నారాయణపేట జిల్లాలో ప్రొ॥ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో విజయవంతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో బడిబాట కార్యక్రమ అమలు,నమోదు లక్ష్యాలు, గ్రామస్థాయి ప్రచార కార్యక్రమాలు, పాఠశాలల సిద్ధతపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో బడిమానేసిన పిల్లలు, ఇప్పటివరకు ఏ పాఠశాలలోనూ నమోదు కాని విద్యార్థులు, బడి ఈడు గల బాలబాలికలను ప్రత్యేక సర్వేల ద్వారా గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలు, తండాలు, కాలనీల వారీగా ఇంటింటి సర్వే నిర్వహించి ఒక్క చిన్నారి కూడా విద్యకు దూరం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. గత మూడు సంవత్సరాల నమోదు వివరాలను విశ్లేషించి ఈసారి మరింత - మిగతా4లో..

# టార్గెట్.. యూత్





నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసు అధికారులు

**బీహార్, వెస్ట్ బెంగాల్ నుంచి సరఫరా..**

**జడ్చర్లలో జోరుగా గంజాయి దందా**

**కిలోల్లో తీసుకొచ్చి గ్రామంలో విక్రయం**

**ఐదు నెలల్లో ఐదు కేసులు..**

**ఏడు కేజీల గంజాయి సీజ్..**

**ఉమ్మడి జిల్లాలో**

**80 మందికి పైగా సిబ్బంది కొరత**

**జడ్చర్ల,మే25, ప్రభాతవార్త :** గంజాయి మత్తులో కొంత మంది యువత మునిగి తేలుతున్నారు. జడ్చర్ల కేంద్రంగా మత్తు దందా కొనసాగుతుంది. ఇతర రాష్ట్రాల నుంచి తేదీల్లో తీసుకొచ్చి ఇక్కడ గ్రామంలో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా సెజ్ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులు, యూత్ టార్గెట్‌గా దందా కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. గడిచిన ఐదు నెలల్లో జడ్చర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు కేసులు నమోదు కాగా సుమారు 7 కేజీల గంజాయిని సీజ్ చేశారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇంకా చాలా చోట్ల పోలీసుల కండ్లు కప్పి మత్తు దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతున్నట్లు సమాచారం. యువకులే టార్గెట్.. మత్తు పదార్థాలు గంజాయి దందా ముఖ్యంగా యువకులనే టార్గెట్ చేసుకొని కొనసాగిస్తున్నారు. ఒక్కో గ్రామం గంజాయి ధర సుమారు ..100 వరకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. మూడు నుంచి నాలుగు గ్రాములను ఒక ప్యాకెట్‌గా చేసుకుని సుమారు 400 రూపాయల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జడ్చర్లపట్టణం కేంద్రంలోని కొన్ని కేఫ్ సెంటర్లలో కూడా విక్రయిస్తున్నట్లు సమాచారం. కళాశాలల సమీపంలోని టీపాయింట్లు కేఫ్ సెంటర్లతో పాటు కొన్ని అడ్డాలను కేంద్రంగా చేసుకొని నిత్యం విక్రయిస్తున్నట్లు తెలుస్తున్నది.

**ఐదు కేసులు..** జడ్చర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జనవరి 1,2026 నుంచి ఇప్పటివరకు 5 కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ విప్లవ రెడ్డి తెలిపారు.నిందితుల నుంచి సుమారు 6.98 కేజీల గంజాయిని సీజ్ చేసినట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి ఇటీవల జడ్చర్ల ఎక్సైజ్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో తెలిపారు. ఇప్పటికీ ఎనిమిది మందిని అరెస్టు చేసి ఒక స్కూటీ సీజ్ చేశారు.

**నిఘా పెంచాల్సిన అవసరం..** జిల్లాలోని జడ్చర్ల మున్సిపాలిటీ ప్రధాన వ్యాపార కేంద్రంగా విరాజిల్లుతున్నది.జడ్చర్లను ఆనుకునే స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్ ) ఉండడం వేలాది మందికి ఉపాధి అవకాశాలు దొరకడంతో జడ్చర్లలో నివాసం ఉంటూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు. దేశంలోని సుమారు 13రాష్ట్రాలకు చెందిన వారు ఇక్కడ నివాసం ఉంటున్నారు. ఇదే అవకాశంగా భావించిన కొందరు దుండగులు యువతనే టార్గెట్ చేసుకొని తమ అక్రమ దందాకు తెర లేపారు. వెస్ట్ బెంగాల్, ఒడిశా,బీహార్‌లాంటి రాష్ట్రాల నుంచి ప్రధానంగా రైలు మార్గాల ద్వారా గంజాయిని తీసుకొచ్చి జడ్చర్ల, బాలానగర్ కేంద్రంగా చేసుకొని గంజాయిని విక్రయిస్తున్నారు. జడ్చర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలానగర్ మండలం నుంచి జాతీయ రహదారి పొడవునా మూసాపేట , అడ్డాకుల వరకు ఉన్నది.

**సిబ్బంది కొరత..** ఎక్సైజ్‌శాఖను ప్రధానంగా సిబ్బంది కొరత వేదిస్తున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి సుమారు 90మంది ఎక్సైజ్‌అధికారులు సిబ్బందికొరత ఉన్నట్లు అధికారుల లెక్కలద్వారా తెలుస్తుంది.ఈక్రమంలో విధులు నిర్వర్తించడమే కాదు,సిబ్బందికొరతతో నేరస్తులను,నిందితులను 100పట్టుకోవడం వారికి సవాలుగా మారినట్లు చెప్పవచ్చు.ఒక మహబూబ్‌నగర్ జిల్లాలోని సుమారు 30 నుంచి 40 మంది వరకు సిబ్బంది కొరత ఉన్నట్లు సమాచారం.

**6.98 కేజీల గంజాయి సీజ్ చేశాం...**

జడ్చర్ల ఎక్సైజ్ పరిధిలో జనవరి నెల నుంచి ఇప్పటివరకు ఐదు కేసులు నమోదు చేసి సుమారు 8 మందిని జైలుకు తరలించాం. 6.98 కేజీల గంజాయిని సీజ్ చేసాం. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, టాస్క్ ఫోర్స్ ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నాం. గంజాయి అమ్మిన కొన్న నేరం. మాకు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. యువత ముఖ్యంగా మత్తుకు బానిస కావొద్దు.

**విప్లవ రెడ్డి, జడ్చర్ల ఎక్సైజ్ సీఐ**



పోషణ స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**మహబూబ్‌గర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 25, ప్రభాతవార్త:** మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక - 99రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలు సందర్భంగా పోషణ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా శిశు, సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి పోషణ కార్యక్రమం స్టాల్ ను,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసి మెడికల్ క్యాంపు ను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి6 నుంచి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం ఒక్కొక థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పాటించడం జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండడంపై సామూహిక పోషకాహార అవగాహన కల్పించాలని సూచించారు. స్థానికంగా లభ్యమయ్యే ఆకుపచ్చ కూరలు, కూరగాయలలో తక్కువ ఖర్చుతో మంచి - మిగతా4లో..

# వృద్ధ తల్లిదండ్రులను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

**ఆస్తి కోసం కన్నతండ్రిని వేధించిన ఇద్దరు కుమారులపై కేసు నమోదు**

**తల్లిదండ్రుల సంరక్షణ ప్రతి సంతానపు బాధ్యత**

**ప్రజావాణిలో ఫిర్యాదు అందుకున్న వెంటనే స్పందించిన ఎస్పీ**




ప్రజావాణిలో ఫిర్యాదు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

**వనపర్తి, మే 25, ప్రభాతవార్త:** సమాజంలో వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం, వేధించడం వంటి అమానుష ఘటనలను ఏమాత్రం సహించబోమని వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, హెచ్చరించారు. కన్నతండ్రి ఆస్తులను తమ పేర్లపై రిజిస్టర్ చేయించుకొని వృద్ధాప్యంలో అన్నం పెట్టకుండా, ఇంటికి రానీయకుండా వేధించిన ఇద్దరు కుమారులపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని మెట్టుపల్లికి చెందిన వృద్ధుడు రంగం హనుమన్న జిల్లా ఎస్పీ ని కలిసి తన గోడును వినిపించారు. హనుమన్నకు ముగ్గురు కుమారులు ఉండగా, అందులో ఒకరైన బాలాజీ అనారోగ్యంతో మరణించారని, మిగిలిన ఇద్దరు కుమారులు చిన్న కృష్ణయ్య (హోంగార్డ్) రాములు (బంగారు వ్యాపారి) తన పేరు మీద ఉన్న భూమిని మొత్తం తమ పేర్లపై - మిగతా4లో..

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**మహిళా గ్రామ సంఘ భవనాలకు**

**వర్చువల్ గా భూమి పూజ చేసిన సీఎం**

**కలెక్టరేట్లో వీసీ ద్వారా వీక్షించిన జిల్లా**

**అధికారులు, మహిళా సంఘాల సభ్యులు**




వీడియో కాన్ఫరెన్స్‌లో కార్యక్రమాన్ని తిలకితున్న అధికారులు, మహిళా సంఘ సభ్యులు...

**గద్వాల మే 25,ప్రభాతవార్త :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలను ఇచ్చి మహిళల ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం చేయూతనిస్తున్నట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో భాగంగా సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు మంత్రులతో, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వేల మహిళ గ్రామ సంఘాల భవనాలకు వర్చువల్ గా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళలు తమ గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించుకునేందుకు, ఉపాధి నైపుణ్య శిక్షణకు, తయారు చేసిన వస్తువుల విక్రయాలకు ఈ భవనాలు తోడ్పడతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు రూ.60,472 కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలు ఇచ్చి మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. పెట్రోల్ బంకులు, ఆర్టీసీకి అద్దెకిచ్చేందుకు బస్సుల కొనుగోలుకు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తుందని ఫలితంగా మహిళా సంఘాల సభ్యులు మంచి ఆదాయాన్ని అర్జించవచ్చన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అనేక కార్యక్రమాల నిర్వహిస్తోందని, అందులో భాగంగానే తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. నాణ్యమైన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీతో మహిళ సంఘాల సభ్యులకు ఒక గుర్తింపును ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలు జిల్లాల మహిళా సంఘాల సభ్యులు ప్రసంగించారు.గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో వీసీ ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని జిల్లా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తిలకించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ముషాహిదా బేగం, ఏపీడి శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ప్రభావతమ్మ, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



విసిలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

**ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మూసాపేట్ మండలం**

**వేములలో పి.పి.సి సెంటర్ తనిఖీ**





వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మూసాపేట,మే 25, ప్రభాతవార్త:** అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం మూసాపేట మండలంలోని వేముల గ్రామం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ( పి.పి.సి) జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, హైదరాబాద్ నుండి వచ్చిన పౌర సరఫరాల డైరెక్టర్ జి .వి.శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాలవర్షాల వల్ల కొనుగోలు చేసిన ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పి.పి.సి సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో నింపి ఉన్న గన్నీ సంచులను మిల్లులకు ఎందుకు తరలించలేదని అధికారులను ప్రశ్నించారు. సరిపడా రవాణా వాహనాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఆలస్యం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్‌లకు అదనపు లారీలను వెంటనే ఏర్పాటు చేసి ధాన్యం సంచులను తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మిల్లుల వద్ద కూడా ధాన్యం సంచుల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ట్రక్ షీట్ వివరాలను ఓపిఎంఎస్ యాప్‌లో ఆలస్యం చేయకుండా అప్‌లోడ్ చేయాలని సూచించారు. రైతులకు చెల్లింపులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూసాపేట మండలంలో ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నాలుగు కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 420 మంది రైతుల నుంచి 2,617.2 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. మరో మూడు నుంచి నాలుగు రోజుల్లో సుమారు 3,000 ధాన్యం బస్తాలు కొనుగోలు చేసే అవకాశం ఉందని వివరించారు. కార్యక్రమంలో ఎస్.పిడి.జానకి, జిల్లాపౌర సరఫరాల సంస్థ డి.ఎం రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ , మూసాపేట్ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన ఆట ప్రతినిధులు

# సీఎంను కలిసిన ఆట ప్రతినిధులు

**విప్ యెన్నంతో సమన్వయం చేసుకోవాలని సూచన**

**మహబూబ్‌నగర్ మే 25 ప్రభాతవార్త :** గత రెండున్నర సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆటా ప్రతినిధులు ముఖ్యమంత్రిని వారి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల మెరుగుదల, డిజిటల్ విద్యా ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సామర్థ్య అభివృద్ధి,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అనేక సంస్కరణలు చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు సమానంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.విద్యా రంగ అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు, ప్రవాస భారతీయుల సహకారం కీలకమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ఒక సమిష్టి బాధ్యతగా తీసు కుని ముందుకు సాగితే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొ న్నారు. ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ నియోజకవర్గ - మిగతా4లో..

## ప్రజావాణికి 99 ఫిర్యాదులు

**గద్వాల మే 25,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 99 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తో పాటు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణి లో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

## ధన్వాడలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు కోరుతూ వినతి

**ధన్వాడ, మే 25 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలో రహదారులపై వాహనాలు అతి వేగంగా ప్రయాణిస్తుండడంతో ప్రమాదాల ముప్పు పెరిగిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక మందిరం నుండి బీసీ కాలనీ వరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ మరికల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ( సిఐ ) భగవంతు రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో ఇదే రహదారిపై అనేక ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం సంభవించిందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణభద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గున్ముకుల మాజీ ఎంపిటీసీ డీ. సుధీర్‌కుమార్‌రావు, మాజీ పట్టణఅధ్యక్షులు డీ. మల్లేష్‌గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ శివారెడ్డి, సీనియర్ నాయకులు టీ. శ్రీనివాస్ గౌడ్, జె. సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## కుల ప్రాతిపదికన వాటా అందించాలి

**బీసీ,ఎస్సీ,ఎస్టీ, జేఏసీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**నవాబుపేట, మే 25 ప్రభాతవార్త :** ధర్మ సమాజ పార్టీ మద్దతుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ ,జేఏసీ ఆధ్వర్యంలో ఎవరి కులం ఎంతో వాళ్ళ వాటా అంత గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నవాబ్ పేట్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ గీతారాణి సుధాకర్ సమక్షంలో ధర్మ సమాజ్ పార్టీ బహుజన బీసీ ఎస్సీ ఎస్టీ నాయకుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ రిలీజ్‌చేయడం జరిగింది. బీసీ ఎస్సి ఎస్టీల ఎవ్వరి కులం ఎంతో వారి వాటా అంతా అనే నినాదంతో వచ్చేనెల జూన్14వ తేదీ ప్రభుత్వ బాలురకళాశాల ప్రాంగణంలో జరిగే భారీసభను నవాబ్ పేటమండలంలోని బీసీ, ఎస్సి ఎస్టీ బహుజనులు యువకులు నాయకులు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరుకావాలని బహుజన రాజాధికారం సాధించేవరకు బహుజనులు ఏకం కావాలని ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రాష్ట్రబహుజన జేఏసీ కార్యదర్శి గుడిసెబాలయ్య ముదిరాజ్ అన్నారు. రాష్ట్ర నాయకులు బిక్షపతి మహారాజ్ నవాబ్ పేట్ ముదిరాజ్ సంఘం సభ్యులు రాజు, నర్సిములు, రామస్వామి, ప్రకాష్, కాకర్ల పహాడ్ డిప్యూటీ సర్పంచ్ అంబేద్కర్, నవాబ్ పేట్ మండల డీఎస్పీ నాయకులు, కరుణాకర్, ఆంజనేయులు, రమేష్, మహేంధర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. గుడిసె బాలయ్య ముదిరాజ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ కార్యదర్శి యావత్ నవాబ్ పేట్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఆంజనేయులు, కర్ణాకర్, అంబేద్కర్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## జిపిఓ సాక్షిగా అక్రమ ఇసుక రవాణా

**ఉప్పునుంతల, మే 25 ప్రభాతవార్త :** మండలంలో అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు నివారించవలసిన గ్రామస్థాయి అధికారులు ఏకంగా అక్రమ ఇసుక రవాణా కు చేదోడు వాదోడుగా నిలవడం విడ్డూరంగా నిలిచిందని చెప్పవచ్చు. ఈ సెక్టార్ పరిధిలో జిపిఓ చెప్పింది వాదం, లేదంటే మీ ఇష్టం అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. జి పిఓ గ్రామస్థాయి అధికారి అయినప్పటికీ మండల స్థాయిలో తాము చెప్పిందే వేద వాక్కు అనే నినాదంతో జిపిఓ పనిచేస్తున్నారు. జిపిఓ చేయాల్సిన పనులను వదులుకొని మండల స్థాయి అధికారుల బల బలన్ల చలామణి చేసుకుంటూ ఇసుక అక్రమ రవాణాకు బలమైన శక్తిగా ఏర్పడ్డారు. తమ సమీప బంధువులకు ఇసుక, కంకర, సిమెంట్ ఉచితంగా తరలించకపోతే మీ అంతు చూస్తానంటూ హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా జిపిఓలకు ఉన్న అధికారాలను ప్రజల ముందు తాకట్టు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉప్పునంతల మం డలంలో ఓ జీపిఓ వ్యవహార శైలి పై విచారణ చేపడితే అసలు విషయాలు బయటపడే పలువురు అభిప్రాయపడుతున్నారు.

## సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**సర్పంచ్ కొడావత్ మంగమ్మ**

**లింగాల,మే 25 ప్రభాతవార్త :** సమతుల ఆహారంతోనే సంపూర్ణమైన ఆరోగ్యం సాధ్యమని గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు సోమవారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో న్యూట్రిషన్ ఫుడ్ డెమో స్టేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొడావత్ మంగమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిషోరబాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ఆకుకూరలు, పండ్లు, పప్పు దినుసులు, గుడ్లు వంటి పోషకాహారాలు క్రమం తప్పకుండా తీసుకొని ఆహార నియమాలను పాటించాలని సూచించారు. జంక్ ఫుడ్‌ను తీసుకోకూడదని తెలిపారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగమ్మతో పాటు పంచాయతీ కార్యదర్శి ఎన్ చంద్రయ్య, ఆశా కార్యకర్త వరలక్ష్మి, వివోఏ శారద, అంగన్‌వాడి ఉపాధ్యాయురాలు చెన్నమ్మ, తల్లులు శిల్ప, సునీత, మాసమ్మ, లింగమ్మ, శ్యామల, స్వప్న, లక్ష్మీ ప్రసన్న, సాయమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.



న్యూట్రిషన్ ఫుడ్ డెమో నిర్వహిస్తున్న దృశ్యం

## విద్యార్థుల ప్రతిభకు వేదికగా వేసవి శిబిరాలు

**అడ్డాకుల మే 25 ప్రభాతవార్త:** పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డాకులలో ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహించిన వేసవి శిబిరాల ముగింపు కార్యక్రమం సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ ప్రకాష్, గ్రామసర్పంచ్ దశరథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ సాయి సాగర్, ఏఏపీసీ చైర్‌పర్సన్ నారాయణమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన క్రాఫ్ట్ పూలు, బొకేలు, సెల్ఫీ ఫోటో ఫ్రేమ్‌లు, వివిధ చిత్రలేఖన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలాగే కోలాటం, నృత్య ప్రదర్శనలతో విద్యార్థులు తల్లిదండ్రులు, అతిథులను విశేషంగా అలరించారు. ఎంఈఓ ప్రకాష్ మాట్లాడుతూ వేసవి శిబిరాలు విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయని తెలిపారు. 80 మందికి పైగా విద్యార్థులు పాల్గొనడం పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చిందని ప్రశంసించారు. విద్యార్థులు మాట్లాడుతూ శిబిరాల్లో డ్రాయింగ్‌లో రంగులను కలపడం, క్రాఫ్ట్‌లో పేపర్ కటింగ్, వివిధ కళారూపాల తయారీ వంటి నైపుణ్యాలను నేర్చుకున్నామని తెలిపారు. అలాగే క్రీడలు, యోగ, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నామని పేర్కొన్నారు. అనంతరం వేసవి శిబిరాల్లో పాల్గొన్న విద్యార్థులకు అతిథులు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ భాస్కరాచారి, క్రాఫ్ట్ టీచర్ స్వప్న, యోగ టీచర్ శిరీష, డాన్స్ మాస్టర్ రాజు, గేమ్స్ సిద్ధిక్, వార్డ్ మెంబర్ టంకరి శ్రీనివాసులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



వేసవి క్యాంపు ముగింపు
కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన దృశ్యం

# చేనేత హక్కుల సాధన సభ విజయవంతం

**చేనేత రంగానికి తగిన**
**ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండిపడ్డ నేతన్నలు**

**గద్వాల మే 25, ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన చేనేత హక్కుల సాధన సభ విజయవంతం చేశారు. ఈ సభలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల బడ్జెట్లలో చేనేత రంగానికి తగిన ప్రాధాన్యం కల్పించడం లేదని నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ రాజాధికారం ఫోరం వ్యవస్థాపకులు టి. చిరంజీవులు మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థకు, గ్రామీణ ఉపాధికి చేనేత రంగం ఎంతో కీలకమైందైనా రాష్ట్ర, కేంద్ర బడ్జెట్లలో చేనేత కార్మికుల సంక్షేమానికి సరిపడ నిధులు కేటాయించడం లేదన్నారు. చేనేత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పెద్ద పరిశ్రమలకు ఇచ్చే ప్రాధాన్యతను చేనేత రంగానికి ఇవ్వడం లేదని విమర్శించారు. చేనేత కార్మికులు తయారు చేసే వస్త్రాలకు సరైన మార్కెట్ సదుపాయం లేకపోవడం, ముడి సరుకుల ధరలు పెరగడం, విద్యుత్ చార్జీలు అధికమవడం, మధ్యవర్తుల దోపిడీ పెరగడం వల్ల చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. అయినప్పటికీ బడ్జెట్‌లో చేనేతకు ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించకపోవడం బాధాకరమని తెలిపారు. చేనేత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ఎర్ర మాధవ వెంకన్న, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపోలు వీర మోహన్, మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యలు ఏ ప్రభుత్వానికీ కనిపించడం లేదన్నారు. చేనేత రంగం కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా భారతీయ సంప్రదాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. అలాంటి రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో చేనేతకు ప్రత్యేక నిధులు కేటాయించి, ప్రతి చేనేత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు పెన్షన్, ఆరోగ్య బీమా, విద్యా సహాయం, మగ్గాల ఆధునీకరణకు సబ్సిడీలు, నూలు ధరలపై రాయితీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని కోరారు. చేనేత సహకార సంఘాలను బలోపేతం చేసి, ప్రభుత్వ స్థాయిలో చేనేత ఉత్పత్తుల కొనుగోళ్లను పెంచాలని సూచించారు. యువత చేనేత వృత్తి వైపు రావాలంటే ఉపాధి హామీతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించాలని అన్నారు. సభలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేస్తే వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చేనేత హక్కుల సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు 36వ వార్డ్ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, 9 వ వార్డు కౌన్సిలర్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు రామలింగేశ్వర కాంప్లే, చేనేత రాష్ట్ర ఐక్యవేదిక కార్యదర్శి మేడం రామకృష్ణ, గద్వాల మున్సిపల్ మాజీ చైర్మన్ అక్కల రమాదేవి, పద్మశాలి పట్టణ సేవ సంఘం కార్యదర్శి సాయిబాబా, కే. వీరస్వామి వరంగల్, శ్రీకాంత్ ,పాశం యాదగిరి జర్నలిస్ట్ ,జె. నరేందర్ టి పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి, గద్వాల పట్టణ పద్మశాలీలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



సాధన సభ వేదికపై చేనేత రంగ నాయకులు

## తాగునీరు, పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**గద్వాల మే 25,ప్రభాతవార్త :** జిల్లా ప్రజలకు తాగునీటిని అందిస్తూనే పారిశుద్ధంపై కూడా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో డిస్టిక్ వాటర్ శానిటేషన్ మిషన్ పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ జల జీవన్ మిషన్ ప్రకారం ప్రతి కుటుంబానికి అవసరమైనన్ని నీటిని సరఫరా చేయాలని, జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలతోపాటు మునిసిపాలిటీలలోని గృహ అవసరాలకేకాక, విద్యాసంస్థలు, వైద్యశాలలు వంటి ప్రభుత్వ విభాగాలకు కూడా నల్ల కనెక్షన్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారన్నారు. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలకు కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలలో మురుగు వ్యవస్థ నిర్వహణకు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. వ్యర్థాలను రీసైక్లింగ్ చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, డి డబ్ల్యు ఓ సునంద, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగ రావ్

## న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

**హైదరాబాదులో న్యాయవాదిని హత్య చేయడం దారుణం**

**బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పెబ్బేటి వెంకటయ్య**

**మహబూబ్‌నగర్, మే 25 ప్రభాతవార్త:** న్యాయవాదులకు రక్షణ కల్పించాలని న్యాయవాదులపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పాలమూరు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పెబ్బేటి వెంకటయ్య అడ్వకేట్ అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కోర్టు ఆవరణంలో హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ పరిధిలో ఈనెల 23న హైకోర్టు, (వక్ఫ్ బోర్డ్) న్యాయవాది ఖాజా మొయినుద్దీన్‌ను కారుతో ఢీకొట్టి అత్యంత దారుణంగా హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించి కోర్టు ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్రంలో అడ్వకేట్లకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి డబ్బుల నరసింహారెడ్డి మాట్లాడుతూ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమల్లోకి తీసుకు రావాలని అడ్వకేట్లకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది బార్ మాజీ అధ్యక్షులు కె. చంద్రమౌళి, జాకీర్, స్వదేశ్, లక్ష్మారెడ్డి, హలీమ్ మహిళ న్యాయవాది నేహశ్రీ, కమిటీ సభ్యులు విష్ణువేద, మహేష్ కుమార్, వంశీకృష్ణ, ఎండీ. తాహెర్, మద్వారాజ్, శ్రీశైలం న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

## ఘనంగా మహిళా వారోత్సవాలు ప్రారంభం

**సమతుల పోషకాహారంతోనే ఆరోగ్యం**

**చిరుధాన్యాలను ఆహారంలో ఎక్కువగా వినియోగించాలి**

**గద్వాల మే 25,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ సమతుల పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని, ఆహారంలో చిరుధాన్యాలను ఎక్కువగా వినియోగించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో సోమవారం న్యూట్రిషన్ గురించి ఐడిఓసి సమావేశపు మందిరంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. అధికంగా ప్రాసెస్ చేసిన పదార్థాలను, ఎక్కువ కొవ్వు, చక్కెర, ఉప్పు, నూనెలు ఉండే ఆహారాన్ని తగ్గించాలన్నారు. రోజు తగినంత నీరు తాగాలని, కృత్రిమ శీతల పానీయాలను తీసుకోవడం సరికాదని మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ఆరోగ్యకరమైన పానీయాలను తీసుకోవాలన్నారు. శరీరానికి ఎండ తగిలితే అవసరమైనంత విటమిన్ డీ లభిస్తుందన్నారు. రోజుకు 8 గంటల నిద్ర అవసరమని, మొబైల్, టీవీలను చూడడం తగ్గించాలన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు యోగ, వ్యాయామం, క్రీడలు కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద, పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



పోషణ ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, మహిళలు

## కేజీబీవీలో సమ్మర్ క్యాంపు ముగింపు సంబరాలు

**ముసాపేట్,మే25 ప్రభాతవార్త:** మూసాపేట్ కేజీబీవి అడ్డకల్ పాఠశాలలో సమ్మర్‌క్యాంపు కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లాలోని 15 కేజీబీవీల నుండి 105విద్యార్థులు పాల్గొనడం జరిగింది. క్యాంపులో విద్యార్థులు పెయింటింగ్, డ్రాయింగ్, స్పీడ్ మాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ కోడింగ్, శాస్త్రీయ, జానపద, కోయ, దేశభక్తి నృత్యాలు, సంగీతం పాటలు నేర్చుకోవడం జరిగింది. ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు తాము నేర్చుకున్న కళలను ప్రదర్శించారు. అస్ర ఖాద్రీ సమ్మర్ క్యాంపును ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకొన్న కళలను చాలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు కృతజ్ఞతలు విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానంలో ఎదగాలి. బాలిక విద్యను ప్రోత్సహించాలి జిల్లాలోని అన్ని15 కేజీబీవీలలో నాణ్యమైన విద్యను అర్హత కలిగిన అనుభవం గల ఉపాధ్యాయినిల ద్వారా విద్యను జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షాద్వారా ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తున్నారు. కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయమ్‌లో బాలికల భద్రత సెక్యూరిటీ సేఫ్టీ ఇస్తున్నాము. పౌష్టికార భోజనాన్ని ప్రభుత్వం ద్వారా అందిస్తున్నాము. ఉచిత పుస్తకాలు, నోట్ బుక్, యూనిఫామ్, కాస్మొటిక్ చార్జెస్ సరియైన సమయంలో అందించడం జరుగుతుంది. తల్లిదండ్రులు. ప్రజా ప్రతినిధులు బడి ఈడు పిల్లలు అందరు బడిలో ఉండాలి. పిల్లలు బడి మానకుండా చూడాలి పావని స్పెషల్ ఆఫీసర్, ఆర్పీలు స్టాఫ్ అందరు కలిసి సమ్మర్ క్యాంపు ను చక్కగా నిర్వహించారని అభినందనలు తెలిఏపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ గౌతమ్ మహవీర, అస్రా ఖాద్రి, జిఇ సిఒ సమగ్ర శిక్షా నాగయ్య, ఎంఈఓ పావని, స్పెషల్ ఆఫీసర్, కేజీబీవీ అడ్డాకల్ ఎపిపిసి చైర్మన్ నాగేశ్వరి, జ్ఞానేశ్వరీ, స్పెషల్ ఆఫీసర్ బాలానగర్, ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు

## నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్

**వడ్డేపల్లి, మే 25 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం వెంకట్రామునగర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి సర్పంచ్ ఈ శ్రీనివాసులు గౌడ్ భూమిపూజ చేశారు. ఈ శ్రీనివాసుల గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీకి నూతన భవనం లేనందువలన ప్రజలు ఇబ్బంది పడుతున్నందువలన తాత్కాలికంగా పాఠశాలలోని ఉన్న ఒక రూమును గత 7 సంవత్సరాలనుంచి గ్రామపంచాయతీ పరిపాలన సౌలభ్యం కోసం ఉపయోగించడం జరిగింది. నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి ఏపిఎం ఎల్లప్ప, సిసి నాగేశ్వరి, పంచాయతీ సెక్రెటరీ జ్ఞానేశ్వరి, ఉప సర్పంచ్ టి.గీత, వార్డ్ మెంబర్లు సి శ్రీనివాసులు, సి.జయరాములు, బి.మహేష్, ఆశ కార్యకర్త వీరమ్మ, వాటర్ మెన్ శేఖర్, టి.లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



శిబిరంలో విద్యార్థులకు కరచాలనం చేస్తున్న కట్ట మైసమ్మ చైర్మన్

**ఉప్పునుంతల, మే 25 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కట్ట మైసమ్మ చైర్మన్ ఎడ్ల నరేష్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో విద్యార్థులు శిక్షణ పొంద డం అభినందనీయమని, వేసవి కాలంలో ఎంతో ఉత్తేజంతో ఉండే విద్యార్థులు వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం పొందడం గర్వించదగ్గ విషయమని, ముఖ్యంగా విద్యార్థులకు ఆటపాటలపై ఎంతో ఉత్తేజాన్ని క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ చేసిన కృషి అభినందనీయమని చైర్మన్ నరేష్ యాదవ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోషక ఆహారంతో ఆరోగ్యం



పోషక ఆహారాలపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడి టీచర్లు

**అచ్చంపేట, మే,25 ప్రభాతవార్త:** పోషక ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అంగన్‌వాడి టీచర్లు హైమావతి, సంధ్యలు తెలిపారు. మహిళ వారోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలో అంగన్‌వాడి మూడవ కేంద్రంలో ఆహార నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయటే దొరికే జంకు ఫుడ్ తీసుకోవడం వల్ల అనారోగ్యం పాలవుతారని పేర్కొన్నారు. జంకు ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. పోషకాలు ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు ఎక్కువగా పోషకాలు ఉండే పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రాకేష్, శ్రీధర్, గర్భిణి మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవాభావం పెంపొందించుకోవాలి



చెక్ అందజేస్తున్న గార్లపాటి సుదర్శన్

**అచ్చంపేట,మే,25 ప్రభాతవార్త:** సమాజంలో ప్రతిఒక్కరు సేవాభావం పెంపొందించుకోవాలని సుదర్శన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ గార్లపాటి సుదర్శన్ అన్నారు. పట్టణంలో రక్షిత సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. నిరుపేదలకు ఎండాకాలంలో వారి రక్షిత సొసైటీ ద్వారా దాతల సహాయంతో చేస్తున్న సేవను చూసి అభినందించారు. అనంతరం సుదర్శన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 10 రోజుల పాటు బాటసారులకు పేదలకు అంబలి పోయాలనే ఉద్దేశంతో రూ. 25వేల చెక్కును అందించారు. అంబలి కేంద్రంలో కొంతసేపు ఆయన పేదలకు అంబలి పంపిణీ చేశారు. రక్షిత మహిళా సొసైటీ సభ్యులు జయమ్మ, రాధిక, మాధవి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమం

**నారాయణపేట,మే 25 ప్రభాతవార్త:** పేటజిల్లా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో భాగంగా జిల్లా ఎస్పీ డా వినీత్ ఆధ్వర్యంలో నేడు డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమం నిర్వహించబడుతుంది మే26, మంగళవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ప్రజలు, ఫిర్యాదుదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు, సూచనలు తెలియజేయదలచిన వారు 08506281182 నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, ఫిర్యాదులు, సూచనలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేయాలి...

**ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో పని చేయాలి**


**పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



మిల్లర్లతో సమావేశమైన పౌరసరఫరాల డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

**వనపర్తి, మే 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా కొనసాగించుటలో, ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని మిల్లర్లకు పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ సూచించారు. సోమవారం వనపర్తి జిల్లాకు విచ్చేసిన పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ జిల్లా రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి ఎన్ఐసీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు వస్తున్న ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసి ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని మిల్లర్లకు సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం నిల్వ, తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. సమావేశంలో మిల్లర్లు లేవనెత్తిన పలు అంశాలకు సంబంధించి సందేహాలను నివృత్తి చేశారు. మిల్లర్లకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సహకరించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా కొనసాగించాలని కోరారు. జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం ఆంజనేయులు, రైస్ మిల్లర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూడా నిధుల వినియోగానికి సంబంధించి, ప్రజావాణిలో ఫిర్యాదు




ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దృశ్యం

**బాలానగర్, మే 25 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బి. గాయత్రి లక్ష్మయ్య పై కొందరు వార్డు మెంబర్లు, గ్రామస్తులు సోమవారం కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. శేరిగూడ, పెద్దాయపల్లి గ్రామపంచాయతీల అభివృద్ధి పనులకు సర్పంచ్ తీర్మానం ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. ఫిర్యాదుదారుల వివరాల మేరకు, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందు పెద్దాయపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం రూ.50 లక్షల మూడా నిధులు కేటాయించారని తెలిపారు. అప్పట్లో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో తీర్మానాలు చేసిన, అభివృద్ధి పనులు చేయడం వీలు కాలేదని, అయితే గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం బి. గాయత్రి సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయకుండా నిలిపివేశారని ఆరోపించారు. గత ఆరు నెలలుగా తీర్మానం చేయకపోవడంతో నిధులు విడుదల కాక అభివృద్ధి పనులు ఆగిపోయాయని తెలిపారు. సర్పంచ్ బి.గాయత్రి లక్ష్మయ్య తీర్మానం చేసేలా అధికారులను ఆదేశించాలని ప్రజావాణి ఫిర్యాదులో వారు కోరారు.

## అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ తరపున పోలీస్ శాఖకు ప్రొజెక్టర్ అందజేత



ఎద్దమందడి ఎస్ఐ జలంధర్ రెడ్డికి ప్రొజెక్టర్ అందజేసిన అయ్యప్ప రెడ్డి

**పెద్దమందడి, మే 25 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలంలో రోడ్డు ప్రమాదాలు నివారణ మాదకద్రవ్యాల నిర్మూలనతో పాటు ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ప్రొజెక్టరును సోమవారం అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ తరపున స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై జలంధర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో యువతకు అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పోలీస్ శాఖ చేపడుతున్న ప్రజా చైతన్య కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఎస్సై జలంధర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ప్రొజెక్టర్ ద్వారా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

## సికాస్పి విత్తన ప్రాసెసింగ్ యూనిట్ ఆకస్మిక తనిఖీ



యూనిట్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

**భూత్పూర్,మే 25,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలోని సికాస్పి విత్తన ప్రాసెసింగ్ యూనిట్‌ను సోమవారం హైదరాబాద్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ బృందం అగ్రికల్చర్ విజిలెన్స్ ఏడీఏ విజయ్‌కుమార్ సారథ్యంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా ప్రాసెసింగ్ యూనిట్ నందు అన్ని రికార్డులు,స్టాక్ వివరాలను పరిశీలించారు. గతేడాది విఫల విత్తనాలు ఏవైనా ఉంటే వాటిని విడిగా ఉంచి పరిశీలించాలని సంబంధిత భూత్పూర్ మండల వ్యవసాయాధికారి మురళిధర్‌కి ఏడీఏ విజయ్‌కుమార్ సూచించారు. రెండు ప్యాకింగ్ లాట్లకు సంబంధించి హెచ్‌టి టెస్టులు నిర్వహించగా,ఎటువంటి హెచ్‌టి విత్తనాలు కనుగొనబడలేదని తనిఖీ అధికారులు స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ యూనిట్‌కు సంబంధించిన లైసెన్స్‌లు,అగ్రిమెంట్ పత్రాలను సికాస్పి యాజమాన్యం తనిఖీ అధికారులకు సమర్పించారు. ఈ తనిఖీ బృందంలో అగ్రికల్చర్ ఏడీఏ విజిలెన్స్ అధికారి విజయ్‌కుమార్, సబ్ ట్రెజరీ విజిలెన్స్ ఆఫీసర్ సురేష్, పోలీస్ ఇన్స్‌స్పెక్టర్ గణేష్, భూత్పూర్ మండల వ్యవసాయాధికారి మురళిధర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవనం నిర్మాణానికి భూమి పూజ



సమైక్య భవనాన్ని భూమి పూజ చేసిన సర్పంచ్ పెంటయ్య

**పెద్దమందడి, మే 25 ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి పాలనలో భాగంగా మహిళా సమైక్య ఆధ్వ ర్యంలో మండల పరిధిలోని దొడుగుంటపల్లి గ్రామంలో సోమవారం ఐఎంఎస్ భవనాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు చేపట్టినట్లు ఏపీఎం సక్రు నాయక్ తెలిపారు. దొరుకుటపల్లిలో ఎంజిఎన్ ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ.10 లక్షలతో భూమి పూజ చేసినట్లు ఏపీఎం సరు నాయక్ తెలిపా రు. దొడగుంటపల్లిలో స్థానిక సర్పంచ్ కొమ్ము వెంకటయ్య, మహిళా సమైక్య భవనం నిర్మాణానికి భూమి పూజ చేసినట్టు వారు తెలిపారు. అదే విధంగా అనకాపల్లి తండాలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోని గ్రామ నాయకులు, పెద్దమందడి మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త కాపు వెంకటేశ్వర్ రెడ్డి, కూరపాటి జానకి రాములు, సుదర్శన్, సీసీ రాణి, మహిళా సమైక్య అధ్యక్షురాలు మహిళలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా ప్రజా ప్రభుత్వం

**కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి**




దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేస్తున్న దృశ్యం

**దేవరకద్ర, మే 25 ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి అన్నారు. కౌకుంట్ల మండలం ఇస్రంపల్లి గ్రామానికి చెందిన కురువ సాయిలుకు ట్రై సైకిల్ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ గొల్ల కృష్ణయ్య, ఉపసర్పంచ్ సలాం, కురువ చంద్రయ్య, కురువ కథలయ్య, తిరుపతయ్యతో కలిసి కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని, దివ్యాంగులు స్వయం సమర్థులుగా ఎదగడానికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. వికలాంగుల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, వారికి అవసరమైన సదుపాయాలను అందించడం ద్వారా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ పరికరాలు వికలాంగుల రోజువారి జీవితాన్ని సులభతరం చేస్తాయని వారి జీవనోపాధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ట్రై సైకిల్ అందుకున్న కురువ సాయి కుమార్ ఆనందం వ్యక్తం చేస్తూ, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కౌకుంట్లలో దాహం దాహం...

**తగ్గిన మిషన్ భగీరథ నీటి సరఫరా... తాగునీటి కోసం తన్లాడుతున్న జనం ...**

**దేవరకద్ర, మే 25 ప్రభాతవార్త:** తాగునీటికి కటకటా నెలకొంది. ఎండలు మండిపోతుండడం తో కౌకుంట్లలో త్రాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. గ్రామంలో మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ప్రజలు చుక్కా నీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. కౌకుంట్ల మండలానికి పైనుండి వస్తున్న సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీళ్ల ట్యాంకర్ కు చేరడానికి రెండు రోజులైనా నిండడం లేదు. కొన్ని కాలనీలలో మిషన్ భగీరథ సరిపడా నీరు అందక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో సమస్య మరింత తీవ్రమైందని మండిపడుతున్నారు. జిల్లా అధికారులు మరియు మండల అధికారుల యంత్రాంగం స్పందించి, దాహార్తిని తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో కౌకుంట్ల మండలంలో, వివిధ గ్రామాలలో, ప్రజలు చుక్కనీటి కోసం అల్లాడిపోతున్నారు. మండలంలోని మెజారిటీ గ్రామాలలో నీటి సరఫరా కాలనీలలో వాయిదాల పద్ధతిలో సాగుతుండడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఈ నీటి సమస్య నెలరోజుల నుండి ఇలానే సాగుతుంది. రోజురోజుకు పెరుగుతున్న భానుడి ప్రతాపంతో నీటి వినియోగం పెరిగింది. పశువులకు, మనుషులకు, కనీసం తాగడానికి కూడా నీరు దొరకని పరిస్థితి కౌకుంట్ల మండలంలో నెలకొంది. అస్తవ్యస్తంగా సరఫరా...కీర్తన, కౌకుంట్ల....ప్రభుత్వం ప్రతిరోజు నీటిని సరఫరా చేయాలని ఆదేశించినా, ప్రతిరోజు నీటిని విడుదల చేసిన, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఒక్కరోజు నల్లలు వదిలితే, మళ్లీ రెండు నుంచి మూడు రోజుల వరకు నీటి జాడ ఉండడం లేదు. దీంతో నిల్వ చేసుకున్న నీరు సరిపోక మండుతున్న ఎండల్లో ప్రజలు నీటి కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. భగీరథ నీరు నమ్మదగ్గ విధంగా లేకపోవడంతో గ్రామాల్లో ఉన్న బోరుబావులే ప్రజలకు ఆధారం అవుతున్నాయి.



కౌకుంట్ల ట్యాంకుకు పైనుండి వస్తున్న మిషన్ భగీరథ నీరు దృశ్యం



సన్నగా దుంకుతున్న మిషన్ భగీరథ నీరు దృశ్యం

**పైనుండి వాటర్ రావడం లేదు... మిషన్ భగీరథ ఏ.ఈ. కీర్తి**

మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు పైనుండి సమస్య ఉన్నందున, భగీరథ నీరు తగ్గింది. పై అధికారులకు వెంటనే సమస్యను పరిష్కరించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా తాగునీరు అందిస్తామని ఏఈ కీర్తి అన్నారు.

**నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాం...**

**నరేష్ కుమార్ కౌకుంట్ల సర్పంచ్...**

కౌకుంట్ల గ్రామ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ నరేష్ కుమార్ హామీ ఇచ్చారు. కౌకుంట్ల మండలానికి మిషన్ భగీరథ నీరు తగ్గడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కౌకుంట్లలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నందున, ఉన్న రెండు బోరు నీళ్లు సరిపోవడం లేదు. కాబట్టి ఇంకో బోరు వేయించి ప్రజలకు తాగునీరు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని సర్పంచ్ హామీ ఇచ్చారు. గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా తగ్గడంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా తాత్కాలికంగా గ్రామ మోటార్లద్వారా తాగునీటిని అందిస్తున్నామని, కొన్నికాలనీలకు ట్యాంకర్ల ద్వారా నీరును అందిస్తున్నామని సర్పంచ్ నరేష్ కుమార్ తెలిపారు. గ్రామ ప్రజలకు నీటి కొరత తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేపట్టామని, సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి మిషన్ భగీరథ సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా మని సర్పంచ్ పేర్కొన్నారు.



సన్నగా వస్తున్న నీటిని పట్టుకుంటున్న మహిళలు



# మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి

**ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుంది**

**దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి.**

**మహిళా సంఘాల సభ్యులకు జిల్లా యంత్రంగా చేయుతనందిస్తుంది :జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



మహిళా సంఘాలకు చెందిన బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**వనపర్తి, మే 25, ప్రభాతవార్త:** మహిళా సంఘాలకు చెందిన రెండు బస్సులు ప్రారంభోత్సవం, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి మిరాస్ పల్లి లో మహిళా సంఘాల పెట్రోల్ బంక్ కు దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జూన్, 25 నుండి ప్రారంభమైన మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా సోమవారం దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి కొత్తకోట బస్టాండ్ లో దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన మహిళా సంఘాల రెండు ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అదే బస్సులో మహిళా సంఘాల సభ్యులతో కలిసి మిరాస్ పల్లి వరకు ప్రయాణించి మిరాస్ పల్లి జాతీయ రహదారిపై మహిళా సంఘాలకు ప్రభుత్వ సబ్సిడీ పై రూ.2.00 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేసిన భారత్ పెట్రోలియం బంక్ కు భూమి పూజ చేశారు. అనంతరం శాసన సభ్యులు మీడియాతో మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు కేవలం పొదుపు చర్యలకు మాత్రమే పరిమితం అమయ్యేదని కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అనేక సంక్షేమ పథకాలను మహిళా సంఘాల సభ్యులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే సబ్సిడీపై ఆర్టీసీ బస్సులు ఇప్పించడం, పెట్రోల్ బంక్‌లు కేటాయించడం, క్యాంటీన్లు ఏర్పాటు చేయడం వంటి వ్యాపారాభివృద్ధి పనులు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు జిల్లా యంత్రాంగం చేయుతనందిస్తుందని తెలిపారు. అందులో భాగంగా భారత్ పెట్రోలియం సంస్థతో ఒప్పందం చేసుకొని రూ. 3.00 కోట్ల విలువైన ఎకరం స్థలాన్ని మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ ఏర్పాటుకు కేటాయించడం జరిగిందన్నారు. రూ.2 కోట్ల అంచనా వ్యయంతో భారత్ పెట్రోలియం సంస్థ వారు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తుందన్నారు. మహిళా సంఘాల పెట్రోల్ బంక్ జాతీయ రహదారి పై ఉండటం ఇదే మొదటిదని, బంక్ ప్రారంభించాక మహిళ లు మంచి లాభాలను ఆర్జించవచ్చని అన్నారు. పిడి.డిఆర్డీఓ ఉమాదేవి, భరత్ పెట్రోలియం ట్రేడింగ్ మేనేజర్ శఫాలి సింగ్, ఇంజనీరింగ్ సింగ్, ఇంజనీరింగ్ మేనేజర్ అభిషేక్ సింగ్, మదనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, ఆర్టీసీ డిపో మేనేజర్, ఇతర ప్రజా ప్రతినిధు లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పెట్రోల్ బంకు నిర్మాణ కోసం భూమి పూజ చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జిఎంఆర్

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన టిజియస్ జిడిసిఎఫ్ఎల్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య



ముఖ్యమంత్రికి పూల మొక్కను అందజేస్తున్న సరితమ్మ

**గద్వాల మే 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య ( టి జి యస్ జిడిసిఎఫ్ ఎల్) చైర్ పర్సన్, జోగులాంబ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తమపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్‌గా బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ, రైతు సంక్షేమ, పశుసంవర్ధక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సరిత తిరుపతయ్య గద్వాల (నడిగడ్డ) నియోజకవర్గ పరిధిలోని పలు కీలక ప్రజా సమస్యలను, మౌలిక వసతుల కల్పనను మరియు పెండింగ్ అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నడిగడ్డ ప్రాంత ప్రగతికి, నియోజకవర్గ అభ్యున్నతికి ప్రభుత్వంనుండి పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు. సరిత తిరుపతయ్య విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారని తెలిపారు . గద్వాల నియోజకవర్గ సమగ్ర వికాసానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలాగే కొత్తగా బాధ్యతలు చేపట్టిన సమాఖ్య ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెంపకందారుల సంక్షేమానికి సరికొత్త పథకాలతో ముందుకు సాగాలని, నిరంతరం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.

# మహిళా శక్తి స్వంత భవనాల నిర్మాణానికి అనుమతులు



వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, మే 25,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద 104 మహిళా శక్తి స్వంత భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, అన్నింటిని డిసెంబర్ లోపు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మే, 25 నుండి 30 వరకు జరుగనున్న మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహిళా సమాఖ్య సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఒకేసారి రాష్ట్రంలోని 8000 మహిళా శక్తి స్వంత భవనాలకు వర్చువల్‌గా భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేసే విధంగా చిలకపచ్చ రంగు చీరను ఆమోదించి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తేనే రాష్ట్రం ఆర్థికాభివృద్ధి సాధిస్తుంది అన్నారు. అందుకే ఈరోజు కొన్ని జిల్లాల్లో సోలార్ ప్లాంట్ లను, పెట్రోల్ బంక్‌లు, మహిళా శక్తి భవనాలు, ఆర్టీసీ బస్సులను ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారం అందిస్తుందని, మహిళలు సద్వినియోగం చేసుకొని ప్రతి మండలంలో గోదాములు నిర్మించుకోవడం, రైస్ మిల్లులు ఏర్పాటు చేసుకోవడం, అన్ని జిల్లాల్లో పెట్రోల్ బంక్ లు, సోలార్ ప్లాంట్, సూపర్ మార్కెట్, లాజిస్టిక్ హబ్‌లు నిర్మించుకోవాలని సూచించారు. 2034 నాటికి కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు. జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులతో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 356 మహిళా సంఘాలు ఉన్నాయని వాటిలో 91 మహిళా సంఘాలకు స్వంత భవనాలు ఉన్నట్లు తెలిపారు. ఉపాధి హామీ ద్వారా ఇప్పుడు 104 స్వంత భవనాలు మంజూరు అయ్యాయని, మరో 55 భవనాలు మంజూరు కొరకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలియజేశారు. మిగిలిన 94 సంఘాలకు స్థల పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. 104 మహిళా సంఘాల భవనాలు త్వరగా పనులు ప్రారంభించి డిసెంబర్ లోపు పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో మహిళా సంఘాల మొండి బకాయిలు కేవలం ఒక శాతం మాత్రమే ఉందని, అదికూడా త్వరలో చెల్లించి జీరో ఎన్.పి.ఎ గా జిల్లాను తీర్చిదిద్దుతామని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్, పి.డి. డిఆర్డిఒ ఉమాదేవి , మహిళా సంఘాల మండల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరులో త్వరలో టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**మద్దూరు, మే 25 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అతి త్వరలో నిర్వహించనున్నట్లు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ తెలిపారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పలువురు ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీలో సరైన ప్రాధాన్యత లభించడం లేదని అన్నారు. ఉద్యమకారుల ఆశయాల సాధనతో పాటు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కవిత ఆధ్వర్యంలో నూతనంగా టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు. త్వరలోనే మద్దూరు మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్, కొత్తపల్లి మండల అధ్యక్షులు శివశంకర్, నారాయణపేట జిల్లా యూత్ అధ్యక్షుడు మనోజ్ గౌడ్, బాలచందర్ గౌడ్, వెంకటయ్య, సంజీవ్ గౌడ్, రవికుమార్, నరసింహులు, ప్రధాన కార్యదర్శి వంచర్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కూలి 20 రూపాయల పెంపు

**చిన్నచింతకుంట,మే25 ప్రభాతవార్త :** బీడీ కూలి పెంపు చర్చలు సోమవారం జిల్లా కేంద్రంలో బీడీ యజమాన్యాలతో కొనసాగాయి. గతంలో 1000 బీడీలకు 230 రూపాయలు కూలి ఇచ్చేవారు. ప్రస్తుతం ఈ చర్చల్లో 20 రూపాయలు పెంచుతూ 1000 బీడీలకు 250 రూపాయలు కూలి నిర్ణయిస్తూ బీడీ యజమాన్యాలు ప్రకటించడంతో కార్మిక సంఘాల నేతలు అంగీకరించాయి. పిఎఫ్, గ్రాట్యుటి వచ్చే నెలలో చర్చిస్తామని బీడీ యజమాన్యాలు తెలుపగా ఈ ప్రతిపాదనకు కార్మిక సంఘాల నేతలు అంగీకరించారు. 1000 బీ డీలకు కూలి పెంపు ఎంతో ఆశించిన బీడీ కార్మికులకు 20 రూపాయల పెంపుతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీడీ కార్మికులు ఈ చర్చల్లో బీడీ యజమాన్యాలు, బీడీ కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

**నారాయణ పేట, మే 25 ప్రభాతవార్త :** పగిడిమర్రి గ్రామంలో శ్రీసాయి కృష్ణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవల కార్యక్రమం నిర్వహించారు. గ్రామప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్యసలహాలు అందించారు. డా.ప్రణతి స్త్రీ వైద్య నిపుణురాలు, డా.వంశీకృష్ణా రెడ్డి, ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ డా.కృష్ణా రెడ్డి, మేనేజర్, డైరెక్టర్ పాల్గొని రోగులను పరీక్షించి వైద్య సూచనలు అందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది నర్సింగమ్మ, వెంకటేశ్వరి, గ్రామ సర్పంచ్, ఎండీ జాఫర్, వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**నారాయణపేట, మే 25 ప్రభాతవార్త :** మండలంలోని అప్పక్‌పల్లి 33/11 కేవీ ఉప విద్యుత్ కేంద్రంలో మరమ్మతు పనులు చేపట్ట నున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం 6:30 గంటల నుంచి 9:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సాయినాధ్ రెడ్డి తెలిపారు. ఈ సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ మరమ్మతు పనులు సజావుగా పూర్తయ్యేందుకు వినియోగదారులు, సహకరించాలని ఏఈ సాయినాథ్ రెడ్డి కోరారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION MEDCHAL-MALKAJGIRI DIST, AT: MEDCHAL.
A.C.P. NO : 362 OF 2025
Between
KAPIL CHITS (HYD) PVT. LTD. ...DISPUTANT
KHYT06Z-21, HABSIGUDA-2 Branch,
AND
Mr. L.V. GOPAL NAIK & OTHERS ...OPPONENTS
To,
1. MR. GOPAL NAIK L V, S/O. RAMULU NAIK, AGED ABOUT : 34 YEARS, OCC: POLICE CONSTABLE DEPARTMENT OF POLICE, GOVERNMENT OF TELANGANA R/O: H.NO. 42-52/6/0, SAI NAGAR COLONY, WANAPARTHY, HYDERABAD, TELANGANA,INDIA
2. MS. KAVITHA MUDAVATH, D/O. RAMDAS, AGED ABOUT : 32 YEARS, OCC: PROPRIETORSARES R/O: H.NO. 42-52/6/0, SAI NAGAR COLONY, WANAPARTHY,HYDERABAD,TELANGANA,INDIA
3. MR. HARIPRASAD BOGGU, S/O. HANMANTH, AGED ABOUT :36 YEARS,OCC: SUB INSPECTOR OF POLICE 5009, ID NO. 2015042062, GOVT OF TELANGANA, NIZAMABAD DIST, TELANGANA, R/O: H.NO-2-13/1, ALLIPUR, BIJINEPALLY, NAGARKURNOOL, BIJINEPALLY, ALLIPUR, WANAPARTHY, TELANGANA, INDIA - 509203
4. MR. SRINIVASULU GULLA, S/O. CHINNA BALAPEER,AGED ABOUT :40 YEARS, OCC: POLICE CONSTABLEPS-GOPAL PET WANAPARTHYET,R/O: H.NO.42-52/61, SAI NAGAR COLONY,WANAPARTHY, HYDERABAD, TELANGANA, INDIA
5. MR. SRINIVASULU SANKALAMADDI, S/O. PEDDA BALAIAH S,AGED ABOUT :39 YEARS,OCC: POLICE CONSTABLE 2282, ID NO. 2009057447 PS-WANAPARTHY, GOVERNMENT OF TELANGANA, R/O: H.NO:1-36, KOTHAKOTA, KANIMETTA, WANAPARTHY, TELANGANA, INDIA - 509381
6. MR. RAVINDER MUDAVATH, S/O. KISHAN,AGED ABOUT :38 YEARS,OCC: POLICE CONSTABLE ID NO. 2012030400, GOVT OF TELANGANA, PS- PEDDAMANDI WANAPARTHY, R/O:H.NO: 3-21, PEDDATHANDA DATHAIPALLY CHANDAPUR, WANAPARTHY, TELANGANA, INDIA- 509120
7. MR. DAYYAPU SWAMULU, S/O. KRISHNAIAH, AGED ABOUT : 35 YEARS,OCC: POLICE CONSTABLE ID NO.2012066200 PS- WANAPARTHY, MADANAPUR, R/O: HNO 3-121, SC COLONY, VEEPANAGANDLA, MAHABUBNAGAR, TELANGANA, INDIA- 509120
8. MR. PINJARI KHAJA, S/O. SHALU,AGED ABOUT :35 YEARS,OCC: POLICE CONSTABLE ID NO. 2013015078 PS-GOPALPET, WANAPARTHY, R/O: H NO:4-72, KETHEPALLY, MAHABUBNAGAR, TELANGANA, INDIA- 509120
9. MR. VAMSHI KUMAR KANDURI, S/O. NARASIMHA SWAMY,AGED ABOUT :35 YEARS,OCC: POLICE CONSTABLE ID NO. 2013015076 PS-GOPALPET WANAPARTHY, R/O: H.NO: 1-46, ALLIPUR, BIJONAPALLE, SHAINPALLE, NAGARKURNOOL, TELANGANA, INDIA- 509203
10. MR. BUKKA PRABHAKAR, S/O. RAMULU, AGED ABOUT :51 YEARS,OCC: SECONDARY GRADE TEACHER EMP CODE 1747904 EDUCATION DEPT PS- KISTAREDDYPETA M.P PEBBAIR, R/O: H.NO-42-17/91, SAGAR COLONY, WANAPARTHY, TELANGANA, INDIA- 509103
11. MRS. LAMBADI VARTHYAVATH SHANTHAMMA, W/O. RAMULU, AGED ABOUT 58 YEARS, OCC: PS MOTHER,R/O:HNO 12-114, KOTHATHANDA, AMARACHINTHA, MAHABUBNAGAR, TELANGANA, INDIA-509130
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 25,44,644/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 02-06-2026 at 1:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court
J. SRINIVAS REDDY
Advocate, Hyderabad

## వృద్ధ తల్లిదండ్రులను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)



వృద్ధున్ని పోలీసు వాహనంలో తీసుకెళ్లి వృద్ధాశ్రమంలో చేర్పించిన పోలీసులు

రిజిస్టర్ చేయించుకొని ప్రస్తుతం తనను ఇంటికి రానీయకుండా, అన్నం పెట్టకుండా, శారీరకంగా వేధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. వృద్ధుడి బాధను విన్న జిల్లా ఎస్పీ వెంట నే స్పందించి హనుమన్నను ఓదార్చి, అతనికి పూర్తిన్యాయం చేస్తామని భరోసా కల్పించారు. అనంతరం వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇద్దరు కుమారులపై కేసు నమోదు చేయించి చట్టపరమైన చర్యలకు ఆదేశించారు. అంతేకాకుండా వృద్ధుడి పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించిన ఎస్పీ, ఆయనను వృద్ధాశ్రమంలో చేర్పించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రులు జీవితాంతం పిల్లల కోసం కష్టపడతారు. అలాంటి వృద్ధులను ఆస్తుల కోసం వేధించడం, నిర్లక్ష్యం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. వృద్ధులపై ఎలాంటి వేధింపులు జరిగినా పోలీసుశాఖ వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకుంటుంది. సమాజంలో పెద్దలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత కన్నతల్లిదండ్రులను వేధించడం, ఇంటి నుంచి వెళ్లగొట్టడం, ఆస్తుల కోసం హింసించడం వంటి అమానుష చర్యలను సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. జీవితాంతం పిల్లల భవిష్యత్తుకోసం కష్టపడిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో అవమానించడం మానవత్వానికే మచ్చ. ఆస్తులను తమపేర్లపై రాయించుకొని తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. వృద్ధులపై శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా వేధింపులకు పాల్పడే వారెవరైనా ఎంతటి వారైనా ఉపేక్షించము. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలి. వృద్ధుల భద్రత, సంక్షేమం కోసం పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఎవరైనా ఇలాంటి వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## బడిబాటతో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

మెరుగైన నమోదు సాధించేలా ప్రతి పాఠశాలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అవకాశం ఉన్న పాఠశాలల్లో నమోదు శాతం పెరిగేలా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, ఇంగ్లీష్ మీడియం, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి వెంటనే పాఠ్యపుస్తకాలు అందించి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. బడిబాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, ఆలుమ్ని కమిటీలు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. గ్రామసభలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను ప్రజలకు చేరవేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు, సీఎంఓ రాజేంద్రకుమార్, ఏఎంఓ విద్యాసాగర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

పోషక ఆహార విటమిన్‌లు లభ్యమవుతాయని, అందుబాటులో ఉన్న దినుసులతో పోషక విలువలు కలిగిన వంటలు చేయడంపై అవగాహన కలిగించాలని తెలిపారు. మెడికల్ క్యాంపులో ఐరన్ శాతం పరీక్ష చేసుకున్నారు. ఐరన్ లోపం లేకుండా తగు పోషకాలు లభించే పోషక విలువలు గల పోషక ఆహారం గర్భిణీ లు, బాలింతలకు, పిల్లలకు అంగన్వాడీ ల ద్వారా సక్రమంగా అంద చేయాలని అన్నారు. స్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో కూడిన పోషకాహార పదార్థాల తయారు చేసి ప్రదర్శించారు. ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని గర్భిణీ స్త్రీలకు రక్తహీనత (అనీమియా) పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ నర్సింహులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన ఆట ప్రతినిధులు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో సమన్వయం చేసుకుని, స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఆటా ప్రతినిధులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం సంస్థల సమన్వయం అత్యంత అవసరమని, ఈ భాగస్వామ్యం ద్వారా విద్యా రంగంలో గణనీయమైన మార్పులు తీసుకురాగలమని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తును మరింత మెరుగుపరచాలని ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలకు ప్రాధాన్యతనిస్తూ దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుని ఆటా ప్రతినిధుల బృందం సభ్యులు కలిశారు.

## చెరువుల ఒండ్రు మట్టిని ఇటుక బట్టీలకు తరలింపును నిలిపివేయాలి

**నారాయణపేట, మే 25 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని వివిధ చెరువుల నుంచి ఒండ్రు మట్టిని ఇటుక బట్టీలకు తరలించడాన్ని వెంటనే నిలిపివేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈమేరకు జిల్లా కలెక్టర్‌కు సోమవారం విజ్ఞప్తి పత్రం సమర్పించారు. జిల్లాలో నడుస్తున్న ఇటుక బట్టీలు చట్టవ్యతిరేకంగా నిర్వహించబడుతున్నాయని, వాటి కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు, నష్టాలు కలుగుతున్నాయని నాయకులు ఆరోపించారు చెరువుల్లోని ఒండ్రు మట్టిని మట్టి మాఫియా, కొందరు అధికారులతో కుమ్మక్కై అక్రమంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని విమర్శించారు. రైతులకు తమ వ్యవసాయ భూములకు అవసరమైన ఒండ్రు మట్టి అందకుండా పరిస్థితులు సృష్టిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మట్టి తరలింపుతో రైతులు నష్టపోతున్నారని, ఇటుక బట్టీల వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడమే కాకుండా రోడ్లు కూడా ధ్వంసమవుతున్నాయని పేర్కొన్నారు. చెరువుల్లోని ఒండ్రు మట్టిని ఆయా గ్రామాల రైతుల వ్యవసాయ భూములకు ప్రభుత్వం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ మట్టి తరలింపును అడ్డుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డి.చంద్రశేఖర్, మద్దిలేటి, ఏజీ భుట్టో, పృధ్వీరాజ్, జీర్గల్ నగేష్ మాదిగ, కొలిమి రాములు, భాస్కర్, రాఘవేందర్ రెడ్డి, అంజప్ప, లింగన్న, శివకుమార్, నర్సింలు, విజయకుమార్, తల్వార్ నరేష్, జగ్గలి వేణు పాల్గొన్నారు.

## నేరళ్లపల్లిలో భూ వివాదం..

**పరిశీలనకు వెళ్లిన రెవెన్యూ అధికారుల అడ్డగింత**

**రాజకీయంగా దెబ్బతీసేందుకే కాంగ్రెస్ నాయకుల కుట్ర**

**బాలానగర్, మే 25 ప్రభాతవార్త :** బాలానగర్ మండల పరిధిలోని నేరెళ్లపల్లి గ్రామ శివారు సర్వే 42 లో రికార్డులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలపై సోమవారం మండల ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ జుబేర్ నేరెళ్లపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 42 లో గల భూమిని పరిశీలించేందుకు వెళ్లగా, నేరెళ్లపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు జమీర్ పాష తమ కుటుంబ సభ్యులతో కలిసి రెవెన్యూ సిబ్బందిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత పట్టాదారు జమీర్ పాష మాట్లాడుతూ రికార్డు ప్రకారం 1954 సంవత్సరం నుంచి ఈ భూమికి మహమ్మద్ ఖాసిం, యూసుఫ్ మియా, అలీమ్ పాష లకు వంశపారపర్యంగా వచ్చిన పట్ట భూమి అని, ప్రస్తుతం అలీమ్ పాషా కుమారుడైన తన పేరు పట్టాదారుగా ఉన్నానని తెలిపారు. ఈ సర్వే నెంబర్ పరిధిలో ప్రస్తుతం కుటుంబ సభ్యులకు చెందిన "బొందల గడ్డ" ఉన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు తనను రాజకీయంగా దెబ్బతీసి, కాంగ్రెస్ పార్టీలో చేరడానికి, రాజకీయంగా ఒత్తిడి తెచ్చే ఉద్దేశంతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సర్వే నెంబర్ 42లో తనకు వారసత్వంగా 1.20 గుంటల భూమి వచ్చిందని చెప్పారు. తన వద్ద అన్ని రికార్డులు ఉన్నాయని, గతంలో తహసిల్దార్, సర్వేయర్ సర్వే చేసి జారీ చేసిన పత్రాలను రెవెన్యూ సిబ్బందికి చూపించినట్లు తెలిపారు. తాను ఎలాంటి రికార్డుల తారుమారుకు పాల్పడలేదని స్పష్టం చేశారు. ఈ భూమిపై తనకే పూర్తి అధికారాలు ఉన్నాయని, హైకోర్టులో ఈ భూమికి సంబంధించి అనుకూలంగా తనకు తీర్పు వచ్చినట్టు జమీర్ పాష తెలిపారు.

## మద్దూరులో జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం

**దివ్యాంగులకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం పంపిణీ**

**మద్దూరు, మే 25 ప్రభాతవార్త :** మద్దూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను డిఆర్డిఓ ఎన్.వెంకట్ రాములు సోమవారం ప్రారంభించారు. గ్రామీణ మహిళలకు చట్టపరమైన అవగాహన, కుటుంబ సమస్యల పరిష్కారం, మహిళా సాధికారత, స్వయం ఉపాధి అవకాశాలపై ఈ కేంద్రం ద్వారా సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం డా. రెడ్డి ఫౌండేషన్ సహకారంతో దివ్యాంగుల జీవనోపాధి అభివృద్ధి కోసం 40 మందికి ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. ఈ నిధులను చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాల కోసం వినియోగించి స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ ఆనంద్ నాయక్, టి.హెచ్. వెంకటేశ్వర్లు, ఏపీఎం కృష్ణవేణి, డిఆర్ఎఫ్ సీసీలు అశోక్, శంకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పద్మమ్మ, కార్యదర్శి భాగ్యమ్మ, కోశాధికారి శశికళ, సీసీలు సందప్న, మాణిక్యవ్వ, వెంకటయ్య, సంజీవ్, డిపిఎం గోవిందు, జయన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరూ సృష్టికర్తలుగా మారి ఆర్థికంగా ఉన్నత స్థానానికి ఎదగాలి

**దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

**మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ**



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

**వనపర్తి, మే 25, ప్రభాతవార్త:** ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు సంపద సృష్టికర్తలుగా మారి, ఉన్నత స్థాయికి ఎదగాలని సీఎం రేవంత్ ఆశయమని మహిళలు దిశగా ముందుకెళ్లాలని దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తకోట మండలం విలియం కొండ గ్రామ శివారులోని ఫంక్షన్ హాల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో కొత్తకోట మండలానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అదేవిధంగా ఇద్దరు లబ్ధిదారులకు షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు సంపద సృష్టికర్తలుగా మారి, ఉన్నత స్థాయికి ఎదగాలని సీఎం రేవంత్ ఆశయమని మహిళలు దిశగా ముందుకెళ్లాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలని కోటీశ్వరుని చేయడమే సీఎం రేవంత్ లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులను, బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాల సభ్యురాళ్లకు ప్రమాద బీమా, 200 యూనిట్ల ఉచిత కరెంటు సహా ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని, అదేవిధంగా రాబోయే రోజుల్లో పాఠశాలల్లో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అమలు చేయనుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా నేడు మీరాశి పల్లి గ్రామ శివారులో మహిళా సంఘాల ద్వారా ఎకరా స్థలంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో పెట్రోల్ బంకు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కొత్తకోట మదనాపూర్ మండలం మహిళా సమాఖ్యల ద్వారా రెండు ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి నడపడం జరుగుతుందని వాటికి ఈ రోజే ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంతో కొత్తకోట మదనాపూర్ మండలాల సమాఖ్యల ద్వారా రెండు బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీలో నడపడం జరుగుతుందని తెలిపారు. ఇదే కాకుండా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు అనేక ఉపాధి వ్యాపార అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. ఏదైనా వ్యాపారంపై ఆసక్తి కలిగిన మహిళలు ఉంటే వారు ముందుకు వస్తే ప్రభుత్వం శిక్షణ ఇప్పించి వ్యాపారం పెట్టించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సునీత పల్లవి, డిఆర్‌డిఓ ఉమాదేవి, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం:ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి

**గండీడ్‌మే25, ప్రభాతవార్త;** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం వెన్నచేడ్ గ్రామంలో సాయిరాం ఫంక్షన్ హాల్ లో గండీడ్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. గండీడ్ మండలానికి నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన గంగుల అనంత లక్ష్మారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమిష్టి కృషి వల్లనే పరిగి నియోజకవర్గంలో 25 వేల భారీ మెజార్టీతో గెలిచానని అన్నారు. ఉమ్మడి గండీడ్ మండలం నుంచి అత్యధిక మెజార్టీ ఇచ్చారని అన్నారు. కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని అన్నారు. రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే అత్యధిక నిధులు పరిగి నియోజకవర్గానికి తీసుకువచ్చి అభివృద్ధికి పునాదులు వేస్తున్నానని అన్నారు. కొందుర్గు పరిగి లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు భూసేకరణ కోసం 587 కోట్ల నిధులు మంజూరు చేయించాను అని అన్నారు. ప్రాజెక్టు పూర్తయితే నియోజకవర్గంలోని దాదాపు 600 చెరువులు నింపుకునే అవకాశం జరుగుతుందని తద్వారా రైతులు ఎక్కువ పంటలు పండించుకోవడానికి నీళ్లు అందుతాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. రాకాసుల బండ తాండకు ఒక కోటి నలభై లక్షల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత లక్ష్మారెడ్డి, పీసీసీ సభ్యులు నరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, బీసీ సెల్ అధ్యక్షులు శంకరయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకంలో ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే





జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**మూసాపేట్, మే 25 ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం మహిళా వారోత్సవాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. మూసాపేట్ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద మూసాపేట్ మండల మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన ఆర్టీసీ బస్సును జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలిసి ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మే25నుండి మే 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా "మహిళా వారోత్సవాలు" నిర్వహిస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక, మరియు రాజకీయ సాధికారతను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా, సంపద సృష్టికర్తలుగా ఎదిగేలా చేస్తూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగాఎదిగేలాప్రభుత్వంప్రోత్సాహం ఇస్తూ వారిని పెట్రోల్ బంకులకు యజమానులను చేసామన్నారు, నేడు కొత్తకోట మండలం మిరాస్ పల్లి వద్ద మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ కు శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలకు యజమానులనుచేశామని, అదేవిధంగా వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేయించి మహిళలకు ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన, ఇచ్చిన మాట మేరకు హామీలను నెరవేరుస్తున్నామన్నారు, అందులో భాగంగా ఇప్పటికేమహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణ మాఫీ, 500 బోనస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణను ప్రపంచంతోనే పోటీ పడేలా కార్యచరణ రూపొందించి, ముందుకు సాగుతుందని, ప్రజల అండదండలు, ప్రేమ, ఆశీస్సులు మా ప్రజా ప్రభుత్వం పై ఉండాలని కోరారుఈ కార్యక్రమములో మండల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్, సర్పంచ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, నిజాపూర్ సర్పంచ్ రామచందర్ సాగర్ ,జానంపేట రాజేందర్ రెడ్డి, మూసాపేట్ సర్పంచ్ గడ్డం మహేందర్, అక్షయపల్లి మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, కొమిరెడ్డిపల్లి సర్పంచ్ బగ్గి కృష్ణయ్య, తహసిల్దార్ రాజు, ఎంపిటిఓ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి

**పాలిసెట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించిన జిల్లా ఎస్పీ**

**వనపర్తి,మే 25, ప్రభాతవార్త:** పాలిసెట్, టీజీఐఆర్‌సెట్ 2026 ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజ్ఞం అకాడమీ విద్యార్థులను సోమవారం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చినా ప్రభుత్వ పాఠశాలలో చదివిన సాధారణ కుటుంబానికి చెందిన వారైనా లక్ష్యం స్పష్టంగా ఉండి, కష్టపడే తత్వం ఉంటే రాష్ట్ర స్థాయిలోనే కాదు దేశ స్థాయిలో కూడా విజయాలు సాధించవచ్చని ఈ విద్యార్థులు నిరూపించారు. విజయం ఒక్కరోజులో రాదు.. ప్రతిరోజు చేసిన క్రమశిక్షణ, తల్లిదండ్రుల త్యాగం, గురువుల మార్గదర్శనం, విద్యార్థుల పట్టుదల కలిసివచ్చినప్పుడే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయి. ఈ రోజు సాధించిన ర్యాంకులు మీ జీవిత విజయయాత్రకు మొదటి అడుగు మాత్రమే.. ఇక ముందు ఇంకా పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత విద్యనభ్యసించి సమాజానికి ఉపయోగపడే స్థాయికి చేరుకోవాలి. మొబైల్ ఫోన్లు, వ్యర్థ అలవాట్లకు దూరంగా ఉండి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రతి విద్యార్థిలో అపారమైన ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వేసవి సెలవులను సరైన దిశలో వినియోగించి ఈస్థాయి ఫలితాలు సాధించిన విద్యార్థులు జిల్లాలోని ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. విద్యార్థుల విజయం కేవలం వారి కుటుంబానికే కాదు. మొత్తం జిల్లాకే గర్వకారణం. భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించి వనపర్తి జిల్లాకు మరింత మంచి పేరు తీసుకురావాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నానని ఎస్పీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత... మహిళ సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**దేవరకద్ర, మే 25 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రార్థనం ఇస్తుందని, మహిళా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా మహిళా వారోత్సవాల్లో పాల్గొని, ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన, విద్యా ప్రోత్సాహం, ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు, రుణ సదుపా యాలు, ఉపాధి అవకాశాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజాభివృద్ధి కూడా కీలకమని, వారి అభ్యున్నతితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 25, ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుదారుల దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జెఎల్‌బి హరిప్రియతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, జిల్లా సంక్షేమం, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 186 వినతులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ రాంరెడ్డి, జడ్పి సిఈఓ, ఇంచార్జి డిపిఓ వెంకటరెడ్డి, డిఆర్‌డిఓ నరసింహులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ లింగ బలిజ నూతన కమిటీ ఎన్నిక

**గండీడ్ మే25, ప్రభాతవార్త;** మహబూబ్‌గర్ జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో గండీడ్ మండలం వీరశైవ లింగయత్ లింగ బలిజ సంఘం నూతన కమిటీని సోమవారం వెన్నచేడ్‌గ్రామంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగారాజేశ్వర్, గౌరవఅధ్యక్షులుగా శివమల్లప్ప, ప్రధాన కార్యదర్శిగా వజ్రపతి, కోశాధికారిగా భద్రేశ్వర్లను ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు నోటు పుస్తకాల పంపిణీ

**చిన్నచింతకుంట, మే 25 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు నోట్ పుస్తకాలను పంపిణీ చేయగా సోమవారం మండలానికి 21200 నోటు పుస్తకాలు రావడం జరిగింది. విద్యాకారి మురళీకృష్ణ మాట్లాడుతూ మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలకు నోటు పుస్తకాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**వడ్డేపల్లి, మే 25 ప్రభాతవార్త :** వడ్డేపల్లి మండల కేంద్రమైన శాంతి నగర్‌కు చెందిన శాంతినగర్ సేవా సమితి వడ్డేపల్లి సభ్యుడు షేక్ అస్లాం షరీఫ్ సోమవారం నాడు తన తల్లి షేక్ ముంతాజ్ బాను మొదటి వర్ధంతి సందర్భంగా పలువురు పేదవారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ తరగతులకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అస్లాం మాట్లాడుతు "సేవా చేయడం అనేది గొప్ప వరం అని, భవిష్యత్తు లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమములో రిహన్, ఆశిక్ పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా వారోత్సవాలు

**ఉప్పునుంతల, మే 25 ప్రభాతవార్త :** మహిళా వారోత్సవాల సందర్భంగా సోమవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వంటల పోటీలు ఘనంగా నిర్వహించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న తక్కువ ఖర్చుతో కూడిన పోషక ఆహారపదార్థాలు, వంటలపోటీలు, ఆహార వైవిధ్యంపై అవగాహన, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై ప్రతిజ్ఞ, డైటరీ వైవిధ్యపై అవగాహన, గర్భిణులకు ఎనీమియా పరీక్షలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పీఏసీఎస్ భవన ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డికి ఆహ్వానం

**మద్దూరు,మే25 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ధమగ్నపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తిరుపతి రెడ్డికి ఆహ్వానం అందజేసినట్లు పీఏసీఎస్ చైర్మన్ గుళ్ల నర్సిములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీఏసీఎస్ నూతన భవన ప్రారంభోత్సవంతో పాటు మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ముడుమాల్ మ్యాస్ నూతన కమిటీ ఎన్నిక

**కృష్ణ,మే25 ప్రభాతవార్త:** ముడుమల్ గ్రామంలో మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అంబేద్కర్ ఆశయాలతో మాల సామాజిక వర్గంలో విద్య, వైద్యం, సామాజిక అభివృద్ధిని పెంపొందించడం, యాప్ డేటా ఎంట్రీ బాధ్యతలను నిర్వహించడం ఈ కమిటీ ముఖ్య లక్ష్యమని. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. మున్యప్ప, జిల్లా నాయకులు పాలెం వెంకటయ్య, బండారి కృష్ణ, బండారి చంద్రశేఖర్, వై. కృష్ణయ్యల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. నూతన గౌరవ అధ్యక్షులు బి.చిన్న మారెప్ప, వి.తిమ్మప్ప అధ్యక్షులుగా కె.మహాదేవ్, ఉపాధ్యక్షులు బి.తిరుమలేష్, వి.దేవేందర్, ప్రధాన కార్యదర్శి బి.మహాదేవ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పరశురామ, కోశాధికారిగాబి.బస్వరాజులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు బి.తాయాప్ప, ఎల్. పెద్ద తిమ్మప్ప, జి.కృష్ణ, అనిల్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. నిరుపేద విద్యార్థుల విద్యకై ప్రతి ఒక్కరూ సమిష్టిగా సహకరించాలని కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు.

## బుద్ధి మాంద్యత గల దివ్యాంగుల తల్లిదండ్రుల సమావేశం

**మద్దూర్, మే 25 ప్రభాతవార్త :** మద్దూర్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో బుద్ధిమాంద్యత గల దివ్యాంగ పిల్లల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యం, విద్య, పునరావాసంపై అవగాహన కల్పించారు. నిపుణుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ, మాటల చికిత్స, ప్రత్యేక విద్య అందించడం ద్వారా వారి అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అవసరమైన వారికి దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కల్పిస్తామని చెప్పారు. బ్యాటరీ సైకిళ్లు, వీల్‌చైర్లు, చెవిపరికరాలు, కృత్రిమ అవయవాలు వంటి ఉపకరణాలు అందజేస్తున్నామని, అవసరమైన వారికి హైదరాబాద్‌లో శస్త్రచికిత్సల సహకారం కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కృష్ణవేణి, సాయిబన్న, సీసీ శకుంతల, మంగమ్మ, గ్రామ స్థాయి దివ్యాంగ సేవా కార్యకర్తలు, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.